గౌరవనీయులైన న్యాయమూర్తి

శ్రీ.ఎస్.రవికుమార్సి.ఎం.ఎ.నెం.12/2016

తేదీ.04-04-2016

మధ్య:

బండి చంద్ర శేఖర్ మరియు ఇతరులు ... అప్పీలుదారులు.

మరియు:

సి. ఆర్. కృష్ణ జీ ... ప్రతివాది.

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.ఎస్.రవి కుమార్సి.ఎం.ఎ.నెం.12/2016

తీర్పు:

ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి, గుంటూరు, యొక్క

ఓ.ఎస్.నెం.446/2014లోని

ఐ.ఎ.నెం.3193/2014లో తేది.30-05-2015.

ఉత్తర్వును ప్రశ్నించుచూ ఈ అప్పీలు దాఖలైనది.

పైన పేర్కొన్న దావాలోని ప్రతివాదులు 1 నుండి 11 లు ప్రస్తుత అప్పీలులో అప్పీలుదారులు మరియు పైన చెప్పిన ఐ.ఎ.లో, పిటిషన్-బి షెడ్యూల్ లో సూచించిన భూమిలో, ఏవిధంగాను ప్రతివాదులు, వారి వ్యక్తులు జోక్యము చేసుకొనుట నుండి నిరోధించుటకు, వాది తాత్కాలిక నిషేధ ఉత్తర్వును కోరెను. మరియు క్రింది కోర్టు ఇరు కక్షిదారుల వాద ప్రతివాదములను పరిగణించిన మీదట, ప్రతివాదులకు విరుద్ధంగా, క్రింది షరతుల పై,తాత్కాలిక నిరోధ ఉత్తర్వును ఇచ్చెను:

*"దావా బి-షెడ్యూల్ లో వర్ణించినట్లు,నల్ల చెరువుగా తెలియబడు,ఎర్రబాలెం గ్రామం వద్ద గల సర్వే నెం. 722లో చేరియున్న ఎకరాలు.15.00 మేర ఆస్తి యొక్క స్వాధీనము మరియు అనుభవంలో కలుగ చేసుకొనుట*

*నుండి, ప్రతివాదుల మరియు ఇతర ఎర్రబాలెం గ్రామస్తుల వాడుకగా వస్తున్న హక్కు నుండి నిషేధించుచూ,వారి త్రాగు నీటి మరియు వారి పశువుల అవసరాలకు షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిలో ఉన్న చెరువులో 90 సంవత్సరముల పూర్వము, 1931 వ సంవత్సరములు దాఖలైనఓ.ఎస్.నెంబరు.1226/1927,ద్వారా వాడుకగా వస్తున్న హక్కు అప్పటి గుంటూరు జిల్లా మునిస్ఫ్ ద్వారా గుర్తింపబడెను మరియు పరిష్కరించబడెను, ఎక్స్.బిట్.బి-23గా ఉన్న రెండు మరియు ముందు ఫోటోలలో చూపినట్లుగా చాలా అతి ధీర్ఘకాల పూర్వమునిర్మించబడిన మరియు చెప్పబడిన చెరువును అనుకుని ఉన్న రోడ్డు వాడుకొను హక్కు మరియు, ఇ.ఎక్స్.బి -23లోని నెంబరు.4 ఫోటోలో చూపిన దేవాలయం దర్శించుట మరియు పూజించు గ్రామస్తుల హక్కుతో పాటుగా."*

ఉత్తర్వుననుసరించి, చాలాకాలం క్రిందట 1931 సంవత్సరంలో ఓ.ఎస్.నెం.1226/1927 డిక్రీ ప్రకారం, ఎర్రబాలెం గ్రామస్తులకు ఒక ప్రత్యేక హక్కుగా ఉన్నప్పటికి, షెడ్యూల్ ఆస్తిలో చెరియున్న చెరువు నుండి, నీరు తీసుకొనుటకు కూడా, ప్రతివాదులను వాది అనుమతించుటలేదు, పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిలోని చెరువు నీటిని వాది త్రాగు నీటి, వారి పశువుల అవసరములను మరియు ఎర్రబాలెం గ్రామస్తులకు అడ్డురాననియు, వాది అనగా ప్రస్తుత ప్రతివాది, భాద్యత వహించుచూ ప్రమాణ పత్రమును దాఖలు చేసెను మరియు పైన పేర్కొన్న చెరువును ఆనుకునియున్న రోడ్డు వాడుకను అడ్డుకోననియు కూడా భాద్యతవహించెను మరియు ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి గుంటూరు ఓ.ఎస్.నెం.446/2014లోని ఐ.ఏ.నెంబరు.3193/

2014లో తేది.30-05-2015 ఉత్తర్వులు ప్రకారం, దేవాలయం దర్శించుటకు ప్రవేశం మరియు పూజించుట నుండి గ్రామస్తులకు ఇబ్బంది కలుగచేయనని కూడా భాద్యత వహించెను.

వాది భాద్యత వహించుట దృష్ట్యా, ఎటువంటి ఉత్తర్వులు అవసరం లేదనియు, వాది ప్రమాణ పత్రం పేరా 4లో ఇచ్చిన హామీ యొక్క షరతులపై అప్పీలును పరిష్కరించవలెనని , అప్పీలు దారుని న్యాయవాది నివేదించెను.

పైన సూచించినట్లుగా, వాది ఇచ్చిన హామీ ని రికార్డు చేస్తూ, ఆ ప్రకారంగా పస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడినది.ఖర్చులు లేవు.

అప్పీలు పరిష్కరించబడిన క్రమంలో, ఏవైనా ఇతర పిటిషన్లు ఉన్నట్లయితే అవి కొట్టివేయబడినవి.

____________________

న్యాయమూర్తి, ఎస్. రవి కుమార్

తేదీ.4-4-2016